# Inauguration of M.S.Subbulakshmi Auditorium, Laying of Foundation Stone for New Academic Building (RUSA funded), Indoor & Outdoor Stadiums

తేది: 29.02.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన **ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి ఆడిటోరియంను రాష్ట్ర పంచాయితీరాజ్, భూగర్భ గనుల శాఖా మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి** గారు ప్రారంభించారు. అదేవిధంగా వర్శిటీలో **ఇండోర్ అండ్ ఔట్‌డోర్ స్టేడియం నిర్మించేందుకు రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, ఎక్సైజ్ అండ్ కమర్షియల్ ట్యాక్స్ మంత్రి శ్రీ కె.నారాయణ స్వామి** గారు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వర్శిటీలో రూసా నిధులతో **నూతన అకడమిక్ భవన నిర్మాణానికి రాష్ట్ర విద్యా శాఖా మంత్రి డా.ఆదిమూలపు సురేష్** గారు శంకుస్థాపన చేశారు. అనంతరం వర్శిటీ ఉద్యోగులు, విద్యార్థులతో ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి ఆడిటోరియంలో ప్రత్యేక సభను నిర్వహించారు. ఈ సభకు ప్రత్యేక అతిథిగా **చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డెప్ప** పాల్గొన్నారు.

**రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, ఎక్సైజ్ అండ్ కమర్షియల్ ట్యాక్స్ మంత్రి శ్రీ కె.నారాయణ స్వామి** గారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతి పాఠశాలలోనూ ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెట్టి ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టిల పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమ్మఒడి, మధ్యపాన నిషేదం, మంచినీరు మొదలైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ కుప్పం ప్రాంత అభివృద్ధికి కట్టుబడి వుందన్నారు.

**రాష్ట్ర పంచాయితీరాజ్, భూగర్భ గనుల శాఖా మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి** గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని శ్రీ నందమూరి తారాకరామారావు గారు ప్రారంభించినప్పటికీ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలోనే అభివృద్ధికి నోచుకుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రారంభించబోయే నాలుగు వృత్తివిద్యా కళాశాలలకు ప్రభుత్వం తమ వంతు సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు. దక్షిణ భారతదేశంలో మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్నందు వల్ల ద్రావిడ విశ్వవిద్యాలయం బాగా ప్రాధాన్యాన్ని సంతరించుకుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసిన ముఖ్యమంత్రిగా శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారని అన్నారు. అదేవిధంగా రాజకీయాలకు, మతాలకు, కులాలకు అతీతంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రతి పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రదేశపెట్టడం వలన బడుగు, బలహీన వర్గాల పిల్లలు బాగా చదువులోనూ, ఉపాధిలోనూ మరింతగా అభివృద్ధి సాధించేందుకు అవకాశాలు మెండుగా ఉంటుందని అన్నారు.

**రాష్ట్ర విద్యా శాఖా మంత్రి డా.ఆదిమూలపు సురేష్** గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రారంభించబోయే నాలుగు వృత్తివిద్యా కళాశాలలకు ప్రభుత్వం తమ వంతు సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు. గత 8 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనలో ఏ విధంగా ముందుకు దూసుకుపోతోందో వివరించారు. శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు విద్యమీద ప్రత్యేక దృష్టి పెట్టి సంస్కరణలు, మార్పులు దిశగా

అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం పేదరికం అనేది విద్యకు అడ్డుకారాదు అన్నారు. అనగారిన బడుగు, బలహీన వర్గాలకు అన్ని అంశాలలో అవకాశం ఇవ్వాలి అనే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం మరియు అవినీతి రహిత పాలన ఈ మూడే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాయన్నారు. గత 8 నెలలుగా అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం వంటి పథకాలు ఈ ప్రభుత్వ పనితనానికి మచ్చుతునకలని అన్నారు. విశ్వవిద్యాలయాలంటే కేవలం విశాల ప్రాంగణాలు, ఎత్తైన భవంతులు కాదని, విద్యార్థులకు విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్యను అందించినప్పుడే వారిలోని ప్రతిభా పాఠవాలు బయటికి వచ్చి సమాజానికి వారు దిక్సూచిలుగా మార్పు చెందుతారని అన్నారు.

చిత్తూరు **పార్లమెంటు సభ్యులు శ్రీ ఎన్.రెడ్డెప్ప** గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయానికి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంపి నిధుల నుండి కూడా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మల్లానూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు విద్యాశాఖా మంత్రి డా.ఆదిమూలపు సురేష్ గారు కృషి చేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు వయసులో చిన్నవారైనప్పటికీ ఎంతో పరిణతితో నిర్ణయాలు తీసుకుంటూ గత ముఖ్యమంత్రులు అందరిలో కంటే ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన **ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి** గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వర్శిటీలో రహదారులు మరియు భవనాల శాఖ రోడ్డు నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేసిందని, యూనివర్శిటీలో మెయిన్ రోడ్డును విస్తరించేందుకు ఈ నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొత్తగా నిర్మించనున్న  అకడమిక్ భవనం (రూసా నిధులు రూ.10 కోట్లతో), కొత్తగా నిర్మించబోయే ఇండోర్ అండ్ ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రతి విభాగంలో లాంగ్వేజ్ లేబరేటరీలు స్థాపనకు కృషి చేస్తామన్నారు. తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు కూడా విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయని అన్నారు. వర్శిటీ ప్రచురణల కేంద్ర విభాగం కూడా ఇక్కడి పరిశోధనలు, ద్రావిడ సంస్కృతులు, భాషలపైన వివిధ రకాల పుస్తకాలను ప్రచురిస్తూ ద్రావిడ విశ్వవిద్యాలయ కీర్తిని ప్రపంచానికి చాటుతోందని అన్నారు. వర్శిటీలో అగ్రికల్చర్ కళాశాల, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల, వెటర్నరీ కళాశాల, ఫార్మసీ కళాశాలల స్థాపన కోసం ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం సైతం సుముఖత వ్యక్తం చేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, వర్శిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


Minister of Excise & Commercial
Mines & Geology, Govt. of Andhra Pradesh
Special invitee
Sri N. Reddeppa garu
Hon'ble Member of Parliament , Chittoor
Presided over by
Prof.G.Lokanadha Redd





DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426
on 29.02.2020 at 10.30 a.m
Laying of Foundation Stone for
Indoor & Outdoor Stadiums
by
Inauguration of
M.S.Subbulakshmi Auditorium
Sri Peddireddi Ramachandra Reddy garu
Hon'ble Minister of Panchayati Raj & Rural Development,
Mines & Geology, Govt. of Andhra Pradesh
Laying of Foundation Stone for
New Academic Building
(RUSA funded)
Dr. Audimulapu Suresh
Hon'ble Minister of Education,
Govt. of Andhra Pradesh
Special invitee
Prof.T.Anuradha
Registrar




Laying of Foundation Stone for
Indoor & Outdoor Stadiums
by
Sri K. Narayana Swamy garu
Hon'ble Deputy Chief Minister,
Minister of Excise & Commercial
on 29.02.2020 at 10.30 a.m
Inauguration of
M.S.Subbulakshmi Auditorium
by
Sri Peddireddi Ramachandra Reddy garu
Hon'ble Minister of Panchayati Raj & Rural Development,
Mines & Geology, Govt. of Andhra Pradesh
Special invitee
Sri N. Reddeppa
Presided over by
Prof.G.Lokanadha Reddy garu
Laying of Foundation Stone for
New Academic Building
(RUSA funded)
by
Dr. Audimulapu Suresh
Hon'ble Minister of Education,
Govt. of Andhra Pradesh
Prof.T.Anuradha
DRAVIDIAN UNIVERSITY


UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426
on 29.02.2020 at 10.30 a.m
Laying of Foundation Stone for
Indoor & Outdoor Stadiums
by
Sri K. Narayana Swamy garu
Hon'ble Deputy Chief Minister,
Minister of Excise & Commercial
Inauguration of
M.S.Subbulakshmi Auditorium
by
Sri Peddireddi Ramachandra Reddy garu
Hon'ble Minister of Panchayati Raj & Rural Development,
Mines & Geology, Govt. of Andhra Pradesh
Special invitee
Sri N. Reddeppa
Presided over by
Prof.G.Lokanadha Reddy garu
Laying of Foundation Stone for
New Academic Building
(RUSA funded)
by
Dr. Audimulapu Suresh garu
Hon'ble Minister of Education,
Govt. of Andhra Pradesh
Prof.T.Anuradha
Registrar






DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426
on 29.02.2020 at 10.30 a.m
Inauguration of
M.S.Subbulakshmi Auditorium
by
Sri Peddireddi Ramachandra Reddy garu
Hon'ble Minister of Panchayati Raj & Rural Development, Mines & Geology, Govt. of Andhra Pradesh
Laying of Foundation Stone for
Indoor & Outdoor Stadiums
by
Sri K. Narayana Swamy garu
Hon'ble Deputy Chief Minister, Minister of Excise & Commercial
Laying of Foundation Stone for
New Academic Building
(RUSA funded)
by
Dr. Audimulapu Suresh garu
Hon'ble Minister of Education, Govt. of Andhra Pradesh
Special invitee
Sri N. Reddeppa garu
Presided over by
Prof.T.Anuradha
Registrar




DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426
on 29.02.2020 at 10.30 a.m
Inauguration of
M.S.Subbulakshmi Auditorium
by
Sri Peddireddi Ramachandra Reddy garu
Hon'ble Minister of Panchayati Raj & Rural Development, Mines & Geology, Govt. of Andhra Pradesh
Laying of Foundation Stone for
Indoor & Outdoor Stadiums
by
Sri K. Narayana Swamy garu
Hon'ble Deputy Chief Minister, Minister of Excise & Commercial
Laying of Foundation Stone for
New Academic Building
(RUSA funded)
by
Dr. Audimulapu Suresh garu
Hon'ble Minister of Education, Govt. of Andhra Pradesh
Special invitee
Sri N. Reddeppa garu
Presided over by
Prof.T.Anuradha